పెన్షన్లు పెంచి ఇవ్వాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆత్మకూరులో మంగళవారం సామాజిక పెన్షన్, వృద్ధాప్యం, వితంతు, ఒంటరి మహిళ పెన్షన్లు రూ.2750 ఏమాత్రం సరిపోవట్లేదని వీరికి రూ.6 వేలు పెంచి ఇవ్వాలని వికలాంగుల పెన్షన్ రూ.3 వేలు నుంచి రూ.7 వేల వరకు పెంచి ఇవ్వాలని ఆత్మకూరు సచివాలయంలో సామాజిక పెన్షన్లదారులతో కలిసి పెన్షన్ల పత్రాలు సచివాలయలో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాటోతు ఈశ్వరరావు, పంతగాని మరియదాసు, గజవల్లి వెంకటకృష్ణ, అధిక సంఖ్యలో గ్రామాల్లో సామాజిక పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-పొన్నూరు : చింతలపూడి డీవీసీ కళ్యాణ మండపంలో సోమవారం ఎన్ఏటీఎస్ సంస్థ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొని ఉత్తర అమెరికా తెలుగు సంఘం కుట్టు మిషన్లు పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. 35 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఎన్ఏటీఎస్ డైరెక్టర్, మాజీ అధ్యక్షుడు మన్నవ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అరవిందలో ఉల్లాసంగా బాలానందం

విశాలాంధ్ర-తాడేపల్లి : కుంచ నపల్లి అరవింద హైస్కూల్‌లో జరుగుతున్న బాలానందం కార్యక్రమం చూపరులను విశేషంగా ఆకట్టుకోవటంతో పాటు ఆలో చింపచేసే విధంగా జరిగింది. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలచాయి. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత గురించి విద్యార్థులు ప్రదర్శించిన 'సేవ్ అవర్ నేచర్' డ్రామా ఆహుతులను ఆలోచింపచేసింది. హైస్కూల్ యాజ మాన్యం ఇంద్రాణి, అరవింద్ పర్యవేక్షణలో అనురాధ, సునీత, అమ్మాజీ తదితర పాఠశాల ఉపాధ్యాయుల సారధ్యంలో కన్నులపండుగగా బాలానందం జరుగుతుంది. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పిల్లలలో దాగిఉన్న ప్రతిభను వెలికితీస్తున్న అరవింద యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

అర్హులైన యువత ఓటు హక్కు పొందాలి

విశాలాంధ్ర-పొన్నూరు : 19 సంవత్సరాలు దాటిన యువత తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని పొన్నూరు తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ అన్నారు. సోమవారం వీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్‌డబ్ల్యూఈఈపీవై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు వినియోగం, ఓటు ఎలా వేయాలి తదితర అంశాలను వివరించారు. ఓటు హక్కు ద్వారా దేశానికి, రాష్ట్రానికి మంచి నాయకుడిని ఎన్నుకోవటంలో యువత పాత్ర ప్రాధాన్యమైనదని తెలిపారు. ఎలక్షన్ డీటీ ఫణి కుమార్ పాల్గొన్నారు.

శివాలయంలో కార్తీకమాస వనసమారాధన

విశాలాంధ్ర-మంగళగిరి : పెదవడ్లపూడి గ్రామ శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా వన సమారాధన కార్యక్రమాన్ని గ్రామస్తులు మంగళ వారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మంగళగిరి ఇన్‌చార్జ్, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పాల్గొన్నారు. ముందుగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నా శేషారావు, జువ్వాడి పూర్ణచంద్రయ్యా, పూర్ణ సీతారామయ్య, పున్నయ, జవ్వాది శ్రీను, మందపాటి చక్రవర్తి, రాంబాబు, నుతనపాటి ఇజ్రాయిల్, నరేంద్ర, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బందికి అవగాహన

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు మంగళవారం సాంబశివనగర్ పీహెచ్‌సీలో అవగాహన జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ హరిబాబు పాల్గొని వార్డుల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకో నమోదు చేయాలని డెంగ్యూ, మలేరియా రోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం ఉద్దేశాన్ని నూరు శాతం అమలు చేసేందుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు.

జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

విశాలాంధ్ర-పొన్నూరు : నండూరు గ్రామంలోని సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును మండల ఎంపీపీ భవనం పద్మలీల ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో రూ.4.50 కోట్లను వివిధ పథకాల ద్వారా ప్రజల ఖాతాల్లో ప్రభుత్వం వేసిందని, అలాగే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. సర్పంచ్ నాగరాజు, వైసీపీ శ్రేణులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

22న పీడీఎస్ఓ-ఎన్‌వైఎస్ రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు : పీడీఎస్ఓ-ఎన్‌వైఎస్ ఆధ్వర్యంలో గుంటూరు అరండల్‌పేట వైన్స్ డీలర్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో ఈ నెల 22న 'విద్యా, ఉపాధి రంగాల సంక్షోభం-పాలకుల విధానాలు-విద్యార్థి యువజనుల కర్తవ్యాలు' అంశంపై జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఏపీటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం పీడీఎస్ఓ నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.భాస్కర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైఎస్ జిల్లా నాయకులు కె.శ్రీను, పీడీఎస్ఓ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పెన్షన్లు పెంచి ఇవ్వాలి: జంగాల

విశాలాంధ్ర-గుంటూరు : నేటి నిత్యావసర సరుకుల ధర లకు అనుగుణంగా వృద్ధులకు రూ.6 వేలకు, దివ్యాం గులకు రూ.7 వేలకు పెన్షన్ పెంచి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సామాజిక పెన్షన్‌దారులు తమ వ్యక్తిగత ఫారాలను సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక శారదా కాలనీ 152వ సచివాల యంలో ఎడ్యుకేషన్ సెక్రటరీ యశోదకు మంగళవారం అందజేశారు. సీపీఐ 48వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జంగాల మాట్లాడుతూ వయోవృద్ధులు, వితంతువులు, కళాకారులు తదితర సంక్షేమ పెన్షన్‌దారు లందరికీ నెలకు రూ.2,750 నుంచి రూ.6 వేలకు పెన్షన్ పెంచి ఇవ్వాలని, అర్హత కలిగిన భార్య భర్త ఇరువురికి పెన్షన్ సదుపాయం కల్పించాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని అన్నారు. విభిన్న ప్రతిభావంతులు లేక వికలాంగులకు ఇస్తున్న పెన్షన్‌ను నెలకు రూ.3 వేల నుంచి రూ.7 వేలకు పెంచి ఇవ్వాలని, 2007 తల్లిదండ్రుల పోషణ, వృద్ధుల సంరక్షణ చట్టాన్ని సక్రమంగా అమలు చేసి తగు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. స్వార్జిత ఆస్తులు కలిగి ఉన్న సీనియర్ సిటిజన్స్ తమ బిడ్డల నిరాధారణకు గురైన సందర్భాలలో బ్యాంకులు రివర్స్ మార్ట్ గేజ్ స్కీం అమలు చేయాలని, వృద్ధుల సంక్షేమం కోసం కేంద్రస్థాయిలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, రాష్ట్రస్థాయిలో కమిషనరేట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. పెన్షన్‌దారులకు ఇచ్చే అన్ని రకాల సర్టిఫికెట్లను వారం రోజుల్లో ఇచ్చునట్లు ప్రభుత్వం జీవో ఇవ్వాలని, ఈ తరహా పెన్సన్‌లన్నిటికీ భద్రత కల్పించాలన్నారు. ఉచిత వైద్య సదుపాయాలు, మందులు, ఆరోగ్య పరీక్షలు చేయించుకొనుటకు ప్రతి పెన్షన్‌దారునికి చట్టబద్ధమైన ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలతో కూడిన వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలని, సీనియర్ సిటిజన్స్ అందరికీ వితంతువులకు 30 సంవత్సరాల నిండిన ఒంటరి మహిళలు తదితరులకు పెన్షన్లు మంజూరు చేస్తూ వారందరికీ ప్రత్యేక ఆరోగ్య భీమా సదుపాయం కల్పించాలని, వివిధ పెన్షన్లు పొందు తున్న వారందరికీ రైళ్లలోనూ, ఆర్టీసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని అందుకు తగిన పాసులు ఇవ్వాలని కోరారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ నిత్యావస సరుకులు, కూరగాయలు, మందుల ధరలు అధికంగా పెరగడం వల్ల వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, కళాకారులకు ఇస్తున్న రూ.2750 పెన్షన్ ఏమాత్రం సరిపోవడం లేదని, వారికి పెన్షన్ రూ.6 వేలకు పెంచి ఇవ్వాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు, వికలాంగులకు పెన్షన్ నెలకు రూ.3 వేల నుంచి రూ.7 వేలకు పెంచి ఇవ్వాలని కోరారు. గుంటూరు నగరంలోని సామాజిక పెన్షన్‌దారులు కొత్తపే టలోని మల్లయ్యలింగం భవన్‌లో అర్జీ ఫారాలు ఇవ్వడం జరుగుతుందని, వాటిని పూరించి రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపించడం జరుగుతుం దని, పెన్షన్‌దారులు తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ సీపీఐ కార్యదర్శి విరిగినేని వెంకటేశ్వరరావు, 54వ డివిజన్ కార్యదర్శి రాగం నాగరాజు, సామాజిక పెన్షన్‌దారుల సంఘం జిల్లా కన్వీనర్ నూతలపాటి వెంక టేశ్వరరావు, మస్తానమ్మ, మంగమ్మ, నాగేశ్వరరావు, సుబ్బారావు, కోటేశ్వరరావు, రామయ్య, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా గంజి చిరంజీవి

విశాలాంధ్ర-మంగళగిరి : వైసీపీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఆ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గంజి చిరంజీవిని ఎంపిక చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, గంజి చిరంజీవి సోమవారం సాయంత్రం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో గంజి చిరంజీవిని మంగళగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్‌గా అధిష్టానం ప్రకటించింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికి మంగళగిరి ఎమ్మెల్యే సీటును కేటాయించాలని నిర్ణయించినట్లు రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి ప్రకటించారు.

అదృష్టం కలిసొచ్చిన వేళ..

కాంగ్రెస్ పార్టీ నుంచి 2013లో టీడీపీలోకి వెళ్లిన గంజి చిరంజీవికి మున్సిపల్ చైర్మన్ అవకాశం కల్పించారు. ఆ తరువాత మంగళగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి కేవలం 12 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఐదేళ్లపాటు టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఆయన పనిచేశారు. ఆ తర్వాత టీడీపీలో మనస్థాపానికి గురై వైసీపీలోకి వచ్చారు. వచ్చిన కొద్ది రోజులకు వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్ష పదవిని కేటాయించారు. కొద్దిరోజుల తర్వాత ఆప్కో చైర్మన్ పదవిని ఇచ్చారు. వెనువెంటనే వైసీపీ మంగళగిరి ఇన్‌చార్జ్ పదవిని ఇవ్వటం విశేషం. ఎంతమంది సీనియర్లు ఉన్నప్పటికీ రాజకీయంగా చేయని పదవుల్లో గంజి చిరంజీవి కొనసాగటం విశేషం. గంజి చిరంజీవికి ఇంచార్జ్ ఇవ్వడంతో పలువురు నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. మంగళగిరి సీటు గెలిపించి జగన్‌మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తామని అంటున్నారు. ఏదేమైనా మంగళగిరి సీటు మరోసారి వైసీపీ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఊపిరితిత్తుల సమస్యలపై అలసత్వం తగదు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలపై అలసత్వం తగదని గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.వెంకట్ కళ్యాణ్ అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఊపిరితిత్తులు సంబంధిత సమస్యలు'పై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్ కళ్యాణ్ మాట్లాడుతూ ఊపిరితిత్తులు బలపడే వ్యాయామాలు, ఆహారశైలి, జీవనశైలి, మనోధైర్యాన్ని మెరుగుపరిచే వ్యాయామాలు చేయాలని సూచించారు. ఎక్కువ కాలం పాటు భరించలేని ఛాతినొప్పి ప్రత్యేకించి ఊపిరి పీల్చినపుడు దగ్గు వస్తుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. బెలూన్ ఊదటం, దీర్ఘశ్వాస వదిలే వ్యాయామం చేయడం, బలవర్ధకమైన ఆహారం తీసుకోవటం, ఇమ్యూనిటీ క్షీణింపజేసే ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం తప్పనిసరి అన్నారు. పచ్చని ప్రకృతిలో విహరించడం, కంటినిండా నిద్ర, వ్యాయామ వేళలను క్రమం తప్పకుండా పాటిస్తూ ఊపిరితిత్తుల వ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, సాయిరాం, అంజిరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ఆర్ కిషోర్‌కు జాతీయ అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ బీఆర్ఆర్ కిషోర్ భారతీయ సాహిత్య జాతీయ అవార్డును ఢిల్లీలో మంగళవారం అందుకున్నారు. సచివాలయ ఉద్యోగస్తులకు ఏ సమస్య వచ్చిన ముందుండి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తూ, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు అండగా ఉంటూ, ప్రతి సమస్యను తన సమస్యగా భుజానా వేసుకొని, ఎంతో మంది ఉద్యోగులకు సహాయపడుతున్న, ఎన్నో సమాజ సేవ కార్యక్రమలు చేస్తూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తాను చేసిన సాహిత్య సేవకు గుర్తింపుగా భారతీయ దళిత సాహిత్య అకాడమీ ప్రధానం చేసే ప్రతిష్టాత్మక డాక్టర్ బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు తీసుకోవడం తమకెంతో గర్వకారణమని, మరెన్నో పదవులు, అవార్డులు పొందాలని జిల్లా అధ్యక్షులు తాడిబోయిన రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ రాథోడ్‌లు మహిళా అధ్యక్షురాలు గోలి ధనలక్ష్మి, రీజినల్ కో ఆర్డినేటర్ తోట మహేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా సంఘం నాయకులు ఆకాంక్షించారు.

పోలీసులపై ప్రజా సంఘాల నాయకులు ఫిర్యాదు

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరులో ఈనెల 9వ తేదీన జరిగిన ఆందోళనకు ప్రధాన కారకులు అర్బన్ పోలీసు లేనని మంగళవారం పొన్నూరు తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ కు ప్రజా సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు అత్యుత్సాహంతో దాడి చేయడంతో పాటు కేసులు బనాయించటం పై వారు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులపై తగిన చర్యలు తీసుకొని అంబేద్కర్ సమాజానికి న్యాయం చేయాలని వారు కోరారు.

ఘనంగా శరద్‌పవార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్‌పవార్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుంటూరు పేరేచర్లలోని హజరత్‌సయ్యద్ గంజేషహీద్ అవులియా దర్గాలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నేషనల్ వైస్ చైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో శరద్‌పవార్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన శరద్‌పవార్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు. అలాగే చిన్నారులతో కేక్ కట్ చేయించి స్వీట్లు పంచిపెట్టారు. కాగా పాత గుంటూరులోని హరీష్ కాంప్లెక్స్ ఆవరణలోనూ నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్‌పవార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో హరీష్, రఫీబేగ్, హాజీబేగ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు సమ్మెబాట

విశాలాంధ్ర-తాడేపల్లి : కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్డ్ బెనిఫిట్స్, పెన్షన్ తదితర సమస్యలు పరిష్కారానికి అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్(ఏఐటీయూసీ), ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ), ఏపీ ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పట్టారు. తాడేపల్లి మండలంలో ఉన్న అన్ని సెంటర్స్‌లో నూరు శాతం అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె చేసి తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, సీఐటీయూ యూనియన్ గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణా రాష్ట్రం కన్నా వేతనం అదనంగా పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, మిని సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సరళ, తబితా, కిరణ్మయ్, మాణిక్యం, శ్రీదేవి, భవాని, సుజాత, లక్ష్మి, శోభా, వరలక్ష్మి, ఫాతిమా, మాధూరి తదితరులు నాయకత్వం వహించారు. ఏఐటీయూసీ నాయకులు మానికొండ దాంగే, శీలం శ్యామ్, తులసి, సీఐటీయూ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు మద్దతు తెలియజేశారు.

నోట్: జిల్లా పేజీకి వాడుకోగలరు

ఏపీ పునర్విభజన హామీలు అమలు చేయాలి: ఎంపీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఏపీ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదని, గడువు (జూన్ 2024)కు ముందే అమలు చేయాలని గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ పార్లమెంట్‌లో కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం దుగరాజపట్నం ఓడరేవు 2018 నాటికి మొదటి దశ పూర్తి చేయాలని, కానీ ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. విశాఖపట్నం, విజయవాడ-గుంటూరు-తెనాలిలో ప్రతిపాదించబడిన మెట్రో రైలు ప్రాజెక్టులు కూడా ప్రారంభం కాలేదని గుర్తు చేశారు. కొత్త రైల్వే జోన్‌కి గతేడాది రూ.106.89 కోట్లు మంజూరు చేశారని, 2023-24లో రూ.10 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. గ్రీన్‌ఫీల్డ్ క్రూడ్ ఆయిల్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ విషయంలోనూ పురోగతి లేదన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన గ్రాంట్స్, డిమాండ్లు, అదనపు నిధులకు టీడీపీ తరపున మద్దతు తెలియజేస్తున్నామన్నారు. మిగ్‌జాం తుఫాను కారణంగా ఏపీ రైతులు వేలాది హెక్టార్లలో పంట నష్టపోయారని, రూ.10వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లినందున దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించి వారిని ఆదుకోవడానికి మధ్యంతర సాయం కోసం రూ.5 వేల కోట్లు ఇవ్వాలని గతంలో తాను విజ్ఞప్తి చేసినప్పటికీ, కేవలం రూ.500 కోట్ల కంటే తక్కువే విడుదల చేసిందన్నారు. పోలవరం ప్రాజక్టుకు సంబంధించి మిగిలిన నిధులను ఏలాంటి జాప్యం లేకుండా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

వైసీపీకి కౌంట్‌డౌన్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు : వైసీపీకి కౌంట్ డౌన్ ప్రారంభమైందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. మంగళవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ పతనం తప్పదని గుర్తించిన జగన్ రెడ్డి, ప్రజా వ్యతిరేకతను దారి మళ్లించేందుకు అభ్యర్థుల్ని మార్చి కొత్త నాటకానికి తెరలేపారన్నారు. 11 మంది ఇన్‌చార్జులను, అందులోనూ ముగ్గురు మంత్రులను మార్చడం జగన్ రెడ్డి ఓటమి భయానికి నిదర్శనమని అన్నా రు. మంత్రుల స్థానాలను కూడా మారుస్తున్నారంటే శాఖాపరంగా వారు విఫలమై నట్లేగా అని ప్రశ్నించారు. సొంత నియోజకవర్గా లలో పనికిరాని వారిని పక్క నియోజకవర్గాలలో నియమించినంత మాత్రాన సాధించేదేంటని ప్రశ్నించారు. జగన్ రెడ్డి కుట్రల్ని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని జగన్ రెడ్డి గుర్తించాలన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి అధికారం ఖాయమని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తధ్యమని అన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఈవీ ఇండస్ట్రీలో 50 మిలియన్ ఉద్యోగాలు

విశాలాంధ్ర-గుంటూరు : 2030 సంవత్సరం నాటికి ఈవీ(ఎలక్ట్రిక్ వెహికల్) ఇండస్ట్రీలో 50 మిలియన్ ఉద్యోగాలు ఏర్పడతాయని ఎన్ఐటీ ఏపీ ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి.రమేష్ అన్నారు. విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలలోని ఈఈఈ విభాగం వారు ఏఐసీటీఈ ఆర్థిక సహకారంతో 'సర్టైన్ ఆస్పెక్ట్స్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ టు అచీవ్ సస్టైనబుల్ ఎనర్జీ' అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహించనున్న అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఘనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథి ఎన్ఐటీ ఏపీ ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి.రమేష్ మాట్లాడుతూ భవిష్యత్ అంతా ఎలక్ట్రిక్ వెహికల్స్‌దేనని పేర్కొన్నారు. దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న జనాభా వలన ఎలక్ట్రిక్ వెహికల్స్ వినియోగం పెరిగిందన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీలకు ఎలక్ట్రిక్ వెహికల్స్‌లలో వినియోగించే టెక్నాలజీలపైన అనుభవం కలిగిన వారు తక్కువగా ఉండటం ప్రధాన సమస్యగా మారిందన్నారు. కాబట్టి విద్యార్థులం దరూ ఎలక్ట్రిక్ వెహికల్స్‌లో వినియోగించే టెక్నాలజీల మీద పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలియజేసారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం మిలిటెంట్ ఉద్యమాలు చేపట్టాలి

విశాలాంధ్ర-మంగళగిరి : దేశంలోని సామాన్య శ్రామిక ప్రజల హక్కుల కోసం ప్రజలు మిలిటెంట్ ఉద్యమాలను చేపట్టాలని దిశ విద్యార్థి సంఘం (డీఎస్ఓ) జాతీయ నాయకులు అవినాష్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ జన్ అధికార యాత్ర మంగళవారం నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్తపేటలోని నిర్మలా స్కూల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారత ప్రజల మౌలిక హక్కుల కోసం జరుగుతున్న పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లి ప్రజలను చైతన్యపరిచేందుకు భగత్ సింగ్ జన్ అధికార్ యాత్ర ఈ నెల 10వ తేదీ కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో ప్రారంభించారన్నారు. ఈ యాత్ర దేశంలోని 13 రాష్ట్రాలు, 80కు పైగా జిల్లాల మీదుగా 8,500 కిలోమీటర్ల దూరం ప్రయాణించి మార్చి 3వ తేదీన ఢిల్లీకి చేరుకుంటుందన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలను గద్దెదించడం ప్రజల హక్కే కాదని, బాధ్యత కూడా అన్నారు. దిశ విద్యార్థి సంఘ నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర-ఫిరంగిపురం: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన ఫిరంగిపురంలో మంగళవారం నిరవధిక సమ్మెను ఏపీ అంగ న్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సి.ఐ.టి.యు.సి యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడివో కార్యాలయం ఎదుట నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని మండల ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులుకె.విజయ, పి.సరోజిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సి.ఐ.టి.యు. మండల కార్యదర్శి షేక్. మస్తాన్‌వలి, రైతు సంఘం జిల్లా కమిటి అధ్యక్షులు మార్పుల మెంగళరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు షేక్. మున్నీ, నందిని, సీతారాఘవ, సీతామహాలక్ష్మీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు

విశాలాంధ్ర-మంగళగిరి : అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళగిరిలోని గౌతమ్ బుద్ధ రోడ్డు వెంబడి అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెను చేపట్టారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం సరఫరా చేయాలని, వేతనాలు పెంచాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్ల వయో పరిమితి పెంచాలని, రాజకీయ జోక్యం నివారించాలని డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.36/2023, తేది. 11-12-2023

గుంటూరు జిల్లా, పెదకాకాని(మం),నంబూరు గ్రామపంచాయతికి 2023-2024 సం॥నకు ఈ దిగువ షెడ్యూల్లో చూపిన విధముగా ప్రభుత్వ రేట్లకు లోబడి అదనపు రేటుకు టెండరు పద్ధతిపై ప్రకటన పన్ను వసూలు చేసుకొనుటకు గాను ఆసక్తి గల వ్యక్తుల నుండి లేదా సంస్థల వారి నుండి షీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. షీల్డ్ టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శి గారిచే గాని వారిచే అనుమతి పొందిన వారిచే గాని ది.20.12.2023వ తేది మధ్యాహ్నం గం॥1.00ని॥ల వరకు స్వీకరించబడి అదే రోజున సాయంత్రము గం॥3.30ని॥లకు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరవబడును. టెండరు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును.ఏ కారణము తెలపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. **ఇతర వివరములు కార్యాలయపు పని వేళల యందు అడిగి తెలుసుకొనవలెను.**

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు రూ॥
1.	గ్రామ పంచాయతీ పరిధిలోని రోడ్ల మార్జిన్‌లు, బిల్డింగులపైన మరియు ఇతర ప్రదేశములలో గల హోర్డింగులు మరియు ప్రకటన బోర్డులకు ప్రకటన పన్ను వసూలుచేయుట.	2000/-

ప్రదేశము: నంబూరు
తేది: 11.12.2023

సం// షేక్ మహబూబ్ సుభాని
పంచాయతి కార్యదర్శి, నంబూరు.

గుంటూరు నగరపాలక సంస్థ

'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

ఇ.టి.నెం.101,105/2023-24 తేది: 11-12-2023

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ విధానము ద్వారా టెండర్లను రిజిష్టరు కాంట్రాక్టుదారుల నుండి కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement market place) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ 101,105/2023-24

మొత్తం పనుల సంఖ్య	- 23
అంచనా మొత్తం	- రూ.10,92,83,000/-
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరు తేది	- 29-12-2023 సా॥ 3:00 గం॥లకు
టెండరు బిడ్‌లను తెరచు తేది	- 29-12-2023 సా॥ 3:15 గం॥లకు

కమిషనర్,
నగరపాలక సంస్థ, గుంటూరు

గమ్యాన్ని నిర్ధారించుకుని విద్యనభ్యసించాలి

డిఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న హిందూ ఫార్మశీ కళాశాలలో డి.ఫార్మశీ, బి.ఫార్మశీ, ఎం.ఫార్మశీ, ఫార్మా.డి మొదటి సంవత్సరం తరగతులు, దీక్షారంభ్ (విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రామ్) ప్రారంభోత్సవానికి గుంటూరు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి(డిఎంహెచ్‌ఓ) డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తమ గమ్యాన్ని నిర్ధారించుకుని విద్యను అభ్యసించాలని అన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు కళాశాలలో చేరిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తమ అభినందనలు తెలియజేశారు. అలాగే తమ కళాశాలలో ఏర్పాటు చేసిన మౌళిక వసతులు గురించి.. నిర్వహిస్తున్న కోర్సులు గురించి వివరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధన రావు మాట్లాడుతూ ఫార్మశీలో చేరిన విద్యార్థులు ఎంబీబీఎస్‌లో సీటు రాలేదని బాధపడాల్సిన పని లేదని, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. కళాశాల గౌరవ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ ఫార్మశీ నిపుణులు నూతన ఔషధాల తయారీ మొదలుకుని ఫార్ములేషన్ తయారు చేయటానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత పదవులు పొందవచ్చని పేర్కొన్నారు. తొలుత అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.పూర్ణిమ నూతన ఫార్మశీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డాక్టర్ శ్రావణ్‌బాబును శాలువ, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, దీక్షారంభ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.శ్రీనివాసరావు, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 993 / 2023

Between :
UNION BANK OF INDIA, Pattabhipuram Branch, Rep. by its Chief Manager, Pattabhipuram, Guntur. ...APPLICANT

AND

Mr. Shaik Mabu Subhani, S/o. Shaik Mustafa (Borrower), & Another ...DEFENDANTS

To:
D-1: Mr. Shaik Mabu Subhani, S/o. Shaik Mustafa (Borrower),R/o.H.No.25-11-47, 6/1 Line, Srinivasa Rao Pet, Guntur-522004,Contact No.8019333786.
D-2: Mrs. Shaik Sharmila, W/o. Shaik Mabu Subhani (Co-Borrower),R/o. H.No.25-17-118/1, 11th line, Near Tirupatamma Temple, Srinivasarao Pet, Guntur-522004, Contact No.7396279948.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **27-12-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 913 / 2022

Between :
Union Bank of India (e-Andhra Bank),Koritepadu Branch,Rep. by its Chief Manager, Koritepadu, Guntur. ...Applicant

AND

Suraparaju MadhuraVani, W/o.Dhanunjaya Rao. (Borrower & Mortgagor)& Another. ...Defendants

To:
D-1:Suraparaju MadhuraVani, W/o.Dhanunjaya Rao. (Borrower & Mortgagor),R/o.Flat No.402, T. S. R. Enclave, 12th Lane, Syamala Nagar, Guntur.
D-2:Suraparaju Dhanunjaya Rao, S/o.Satya Narayana Rao. (Guarantor),R/o. Flat No.402, T.S.R. Enclave, 12th Lane, Syamala Nagar, Guntur.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **18-12-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

అశోక్‌కు హ్యూమన్ రైట్స్ ఇంటర్నేషనల్ అవార్డు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పట్టణానికి చెందిన పల్నాడు జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులుగా ఉన్న అడపా అశోక్‌కుమార్‌కు మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మనం ఫౌండేషన్ వారి ఇంటర్నేషనల్స్ హ్యూమన్ రైట్స్ అవార్డ్-2023 లభించింది. ఈ మేరకు సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె చక్రవర్తి నుంచి సర్టిఫికేట్ పంపారు. మానవ హక్కుల అవగాహన కోసం, సాంఘీక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న అశోక్‌కు అవార్డు అందజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వివక్ష లేని మానవ సమాజాన్ని నిర్మించడమే ఈ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ లక్ష్యం. ఇందుకోసం అశోక్ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. అశోక్‌కు అవార్డు లభించటం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

రెండు వాహనాలు ఢీ

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతలలో మంగళవారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో కారు డ్రైవర్కు స్వల్ప గాయాలైనాయి. ఘటన వివరాలిలా ఉన్నాయి. మాచర్ల నుండి గురజాల వైపు వెళ్లుతున్న ట్రాక్టరును గురజాల వైపు నుండి వస్తున్న కారు స్థానిక ప్రవేట్ వైద్యశాల కూడలిలో ఢీ కొట్టింది. ఘటనలో కారు నుజ్జుయింది, ట్రాక్టర్ కూడా ప్రమాదానికి గురైంది. డ్రైవర్కు స్వల్ప గాయాలు కావటంతో వెంటనే ఘటనా ప్రదేశం నుండి వెళ్లిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి పరిశీలిస్తున్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

విశాలాంధ్ర-మాచర్ల : ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 13న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్.పిచ్చయ్య తెలిపారు. మంగళవారం డీఎం పిచ్చయ్య మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి సెల్ 9959225432ను అందుబాటులో ఉంచినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, రెంటచింతలతో పాటు గురజాల పరిధిలోని ఆయా మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

భూహక్కు చట్టం 2023 రద్దు చేయాలి

విశాలాంధ్ర, తెనాలి : రాష్ట్రప్రభుత్వం కొత్తగా తెచ్చిన భూహక్కు చట్టం 2023ని రద్దుచేయాలని మంగళవారం తెనాలి పట్టణ న్యాయవాదులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రధాన వీధులలో ర్యాలీ కొనసాగింది. న్యాయవాదులు మాట్లాడుతూ ఇప్పటిదాకా తగాదాలకు కారణభూతయమ్యే అధికారులు ఇచ్చే ఆర్డర్లపై సామాన్యులు సివిల్ కోర్టుకు తమకు అన్యాయం జరిగిందని తగు న్యాయం చేయమని జడ్జీని కోరుతూ కోర్టును ఆశ్రయించే వారు. కోర్టు విచారణ చేసి న్యాయం చేసేది. ఇప్పుడొచ్చిన కొత్తచట్టంలో ముందు జారీచేసే రెవెన్యూ అధికారికే జడ్జిమెంట్ ఇచ్చే అధికారం ఇవ్వడం చట్టం ఇంతవరకు వచ్చిన నల్లచట్టాలకన్నా దారుణమైన చట్టమని అన్నారు. రాజకీయనాకుల చేతిలోకి న్యాయం వెళుతుందని దీనివలన సామాన్య ప్రజలు అప్పీలుకు వెళ్ళాలంటే అనేక వ్యయప్రయాసలకు గురై ఇబ్బందులు పడతారని ఈ చట్టం రద్దుకై అన్నిరంగాల ప్రజలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర, తెనాలి : చిరుద్యోగులైన అంగన్వాడీల సమస్య పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా సాంబి రెడ్డి అన్నారు. మంగళవారం తెనాలి కచేరి వద్ద అంగన్వాడీల గురించి మాట్లాడుతూ అంగన్వాడీలకు తమ సంఘం మద్దతు తెలుపుతూ వారు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. సుప్రీంకోర్టు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయడం లేదన్నారు. జగన్మోహనరెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అయిన తరువాత అమలు చేయకపోగా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారి విమర్శించారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటీయు, ఎఐటీయుసి నాయకులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

యుడైస్ ప్లస్ డేటా ఆన్‌లైన్ చేయాలి

విశాలాంధ్ర, తెనాలి : పాఠశాల విద్యా వనరులు, మౌలిక వసతులు క్రమం తప్పకుండా మెరుగుపరుస్తూ పర్యవేక్షించడమే యుడైస్ ప్లస్ డేటా ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని తెనాలి మండల విద్యాశాఖాధికారి డా.యం.లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరి స్కూల్లో నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల పనితీరుకు సంబంధించి మెరుగైన పనితీరును ప్రభావితం చేసే అంశాలను గుర్తించడానికి డేటాను విశ్లేషించడానికి యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ డేటాను ప్రతి సంవత్సరం ఎంటర్ చేయడంలో భాగంగానే పాఠశాలలు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంబంధించిన గణాంకాల వాస్తవ స్థితిగతులను ఆన్‌లైన్లో నమోదు చేయాలన్నారు. ఎం.ఈ.ఒ.2 వి.జయంతిబాబు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో డేటా ఎంట్రీ బేస్ విధానం ఫార్మేట్‌ను ఎలా ఎంట్రీ చేయలో తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రనధానోపాధ్యాయులు, ఎంఈఒ సిబ్బంది పాల్గొన్నారు.

భారీ శివ లింగార్చన

విశాలాంధ్ర-వినుకొండ: అంగరంగ వైభవంగా 6వేల ప్రమిదలతో జ్యోతులతో భారీ శివ లింగార్చన వినుకొండ బోసు బొమ్మ సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ సమర్థ సద్గురు షిరిడి సాయిబాబా వారి మందిరంలో సోమవారం రాత్రి కార్తీక మాస శివరాత్రి పురస్కరించుకొని కోటి దీపోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ తో పాటుగా అర్చకులు పోతు కూచి వెంకట శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో పరమేశ్వరుడికి ప్రీతికరమైన దినంగా అందులోనూ కార్తీక చివరి సోమవారం కావడంతో ఈ మాస శివరాత్రిను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దేవస్థానం ఆలయ అధ్యక్షులు దోగిపత్తి. ప్రసాద్ రావు, సహకారంతో, సెక్రటరీ కొల్లిపర. సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ శనిశెట్టి వారితో పాటుగా మరికొందరు కార్యవర్గ సభ్యుల సహకారంతో.. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించామన్నారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ: కలెక్టర్

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 1, గ్రూప్ -2 పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న పల్నాడు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు డాక్టర్ లక్ష్మయ్య ఐ.ఏ.ఎస్ స్టడీ సర్కిల్, ఢిల్లీ వారి సహకారంతో ఉచిత శిక్షణ అందించనున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ తెలిపారు. పల్నాడు జిల్లా అభివృద్ధిలో భాగంగా నిరుద్యోగ యువతీ యువకుల ఉన్నతి కొరకు తన వంతు కృషిగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకుగాను 2016 నుంచి 'వెంకటపతి విద్యా దీవెన' అనే పథకం ద్వారా డాక్టర్. లక్ష్మయ్య ఐ.ఏ.ఎస్ స్టడీ సర్కిల్ వారు అందిస్తున్న ఉచిత శిక్షణ విధానాన్ని గమనించి వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగస్తులను అలానే గృహిణులను దృష్టిలో ఉంచుకొని ఆన్లైన్‌లో కూడా క్లాసులు వినే అవకాశాన్ని కల్పిస్తున్నారు. కాబట్టి పల్నాడు జిల్లాలోని డిగ్రీ పాసైన నిరుద్యోగ యువతీ యువకులు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగస్తులు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్. లక్ష్మయ్య ఐ.ఏ.ఎస్ స్టడీ సర్కిల్ చైర్మన్ డాక్టర్. పి.వి. లక్ష్మయ్య మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన జిల్లా నుంచి ఎక్కువమంది గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలలో స్థిరపడాలని అభిలాషించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు కింద ఇచ్చిన క్యూఆర్ కోడ్ ద్వారా లేదంటే https://drpvlakshmaiah.com/form/venkatapathi-vidya-deevena లింకు ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. వివరాల కొరకు 8500218036, 9773731858, 9573553998 నంబర్లలో సంప్రదించాలన్నారు.

వృద్ధురాలిపై అత్యాచారమా..!

- వారమైనా కేసు నమోదు చేయరా
- వృద్ధురాలిని పరామర్శించిన సీపీఐ, టీడీపీ, జనసేన నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు : పల్నాడు జిల్లా వినుకొండలో 75 సంవత్సరాల వృద్ధురాలిపై గంజాయి సేవించిన వ్యక్తులు అత్యాచారానికి పాల్పడ్డారని, ఘటన జరిగి వారం రోజులు అవుతున్న ఇంత వరకు పోలీసులు కేసు నమోదు చేయకపోవడం ఏమిటని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ ప్రశ్నించారు. దిశ పోలీసులు ఏమి చేస్తున్నారని, జగన్ గన్ కంటే ముందు వస్తానని చెప్పారని, ఇప్పుడు ఏమైందని నిలదీశారు. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వృద్ధురాలిని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, జనసేన నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు మన్నవ సుబ్బారావు తదితరులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ బొల్లా బ్రహ్మనాయుడు అధికారంతో వారిపై కేసు లేకుండా చేస్తున్నారని, ఎమ్మెల్యే వత్తిడితో సీఐ కేసును మాఫీ చేస్తున్నారని ఆరోపించారు. నింధితులను ఇంత వరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. బాధితులకు అండగా ఉండాల్సిన అధికారులు నేరస్తులకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. వృద్ధ మహిళపై గంజాయి మత్తులో ఓ యువకుడు అత్యాచారం చేసి, తీవ్రంగా గాయపరిస్తే దీనిని వెలుగులోకి రాకుండా ఉండటానికి పోలీసులు విశ్వప్రయత్నం చేశారన్నారు. 9 నెలల పసిబిడ్డ నుంచి 90 ఏళ్ల వృద్ధుల వరకు ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రాన్ని గంజాయికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని మండిపడ్డారు. గంజాయి మత్తులో యువత మహిళల మీద అత్యాచారాలకు అఘాత్యాలకు తెగబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టాలు కఠినంగా అమలు జరిగితే ఇటువంటి దుర్మార్గానికి పాల్పడేందుకు భయపడతారని అన్నారు. వృద్ధురాలి కేసులో నిందితుడిని పట్టుకొని కఠిన శిక్ష వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఏరియా వైద్యశాలలో ఆధునిక యంత్రాలతో రక్తపరీక్షలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : గతంలో ఎన్నడూ లేని విధంగా పూర్తిస్థాయిలో వైద్యులు, పరిపూర్ణంగా రక్త పరీక్ష నిర్వహించే అధునాతన యంత్రాలు, ఆక్సిజన్ ప్లాంట్లు, పూర్తికావచ్చిన అదనపు గదులు, ఇలా అన్ని విధాలుగా ఏరియా వైద్యశాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం ఏరియా వైద్యశాలలో జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా రక్త పరీక్షల కేంద్రంలో కంప్లీట్ బ్లడ్ పిక్చర్ నివేదిక ఇచ్చే(సీబీపీ) యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ నాణ్యత ప్రామాణిక 'లక్ష్య' ధ్రువీకరణ పత్రాన్ని క్వాలిటీ మేనేజర్ రాంప్రసాద్ సమక్షంలో వైద్యశాలకు మంత్రి అంబటి అందించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ జనవరి నెల మొదటి వారంలోగా అదనపు గదుల నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను, గుత్తేదారులను ఆయన ఆదేశించారు. వైద్యశాలకు అవసరమైన వనరులు, వసతుల కల్పనపై అభివృద్ధి కమిటీ సమావేశంలో క్షుణ్ణంగా చర్చించారు. రానున్న ఏడాదికి నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ, పువ్వారి శైలజలను సన్మానించారు. వారితో పాటు ఈ నెలలో ఉత్తమ సేవలందించిన ఎయిడ్స్ కౌన్సిలర్ రఘునాథ్, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహన చోదకుడు ప్రవీణ్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అచ్యుత శివప్రసాద్, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను వంచించిన జగన్ సర్కార్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: నిరుద్యోగులను జగన్ సర్కార్ దారుణంగా వంచిందని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో చిలకలూరిపేట తహసిల్దార్ సుజాత కు మంగళవారం వినతి పత్రాం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేస్తున్న సమయంలో మెగా డీఎస్సీ విడుదల చేసి ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేస్తానని నిరుద్యోగులకు మాట ఇచ్చారని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు జగనన్న ఆ హామీ నెరవేర్చలేదని అన్నారు. వేలకు వేలు కోచింగ్ సెంటర్లకు ఫీజులు చెల్లిస్తూ, నిరుద్యోగులు సంవత్సరాల తరబడి కోచింగ్ తీసుకుంటూ, డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులకు కూడా తాము భారంగా ఉన్నామని, నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని నిరుద్యోగుల పక్షాన అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) గా ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి,యువజన సంఘాల నాయకులు మల్లికార్జున, వెంకటేష్, అరుణ్, సూర్య, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లు, గృహ సారథుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-వినుకొండ: బ్రహ్మానాయుడు కళ్యాణ మండపంలో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం వినుకొండ నియోజకవర్గ స్థాయి వాలంటీర్లు, గృహసారథుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వాలంటీర్లకు, గృహసారధులు, సచివాలయం కన్వీనర్‌లకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వాలంటీర్ల చేసే సేవా కార్యక్రమాలు అనేకమని, కరోన సమయంలో వారు చేసిన సేవలు వర్ణనాతీతం అన్నారు. అలాగే వారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలాగా వాలంటీర్లు వ్యవహరిస్తున్న తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే రానున్న రోజుల్లో కూడా ప్రభుత్వం అందజేసే పథకాలు ప్రజలకు ఇంకా చేరువ చేసేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తనకు ఎంతో సహకరించి, త్వరితగతిన పూర్తి చేసేందుకు మీ యొక్క సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. గృహ సారథులు కూడా ప్రభుత్వం పట్ల, పార్టీ పట్ల ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయ అభివృద్ధికి ఈ గృహ సారథులకే ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లాపల్లి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జిల్లాలోని ప్రతి స్కానింగ్ సెంటర్ వారు తప్పనిసరిగా రిజిస్టర్ చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు ఆదేశించారు. మంగళవారం డిఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరం నందు డిఎంహెచ్ఓ అధ్యక్షతన జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కాన్ సెంటర్ల డాక్టర్లు, సిబ్బందికి గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం-1994పై వర్క్‌షాప్ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్, అలాగే రెన్యువల్ ఆన్‌లైన్‌లో చేయాలని, లింగ నిర్ధారణ చేసి చెప్పడం చట్టరీత్యా నేరమన్నారు. లింగ నిర్ధారణ చెప్పిన, అడిగిన వారు చట్ట రీత్యా శిక్షార్హులని, ఇలా చట్టాన్ని ఉల్లంఘించిన వారిని గుర్తించుటకు డెకాయ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నామన్నారు. ఆడపిల్లల సంతతిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. స్కానింగ్ సెంటర్ వాళ్లు ఏర్పాటు చేసిన బోర్డు, నిర్వహించవలసిన రిజిస్టర్లు, ఫారం-ఎఫ్ ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డెమో ఏ.జయ ప్రసాద్, కె.వీ చంద్రశేఖర్, హెచ్ఈఈఓ ఎన్.వెంకటేశ్వర్లు, డిప్యూటీ డెమో ఇస్మాయిల్, హెల్త్ ఎడ్యుకేటర్ వాణి, లీగల్ కన్సల్టెంట్ జయశ్రీ, డీఈఓ పాల్గొన్నారు.

కోర్టు దిక్కరణ కేసులో జీఎంసీ కమిషనర్‌కు జైలు శిక్ష

విశాలాంధ్ర-గుంటూరు లీగల్ : గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రముఖ దాతృత్వ సంస్థ యడవల్లి వారి సత్రాన్ని ఎటువంటి అనుమతులు, లీజు అగ్రిమెంట్ లేకుండా నగరపాలక సంస్థ ఆక్రమించుకుని పాఠశాల నడుపుతున్నారన్న పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టు సంచలన్మాతక తీర్పు వెలువరించింది. గతంలోనే యడవల్లి వారి సత్రానికి అనుకూలంగా పిటీషనర్‌లకు రూ.25 లక్షలు చెల్లించాలన్న ఆదేశాలను గుంటూరు మున్సిపల్ కమిషనర్ అమలు చేయడం లేదంటూ హైకోర్టులో అమలు పిటిషన్ దాఖలు చేశారు. ఈ అంశాలను కోర్టు ధిక్కరణగా భావించిన హైకోర్టు విచారణ చేపట్టి ప్రస్తుత కమిషనర్ కీర్తి చేకూరికి నెల రోజుల జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ జనవరి 2వ తేది లోగా హైకోర్టు రిజిస్ట్రార్ వద్ద లొంగిపోవాలని ఆదేశించింది.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో మిచాంగ్ తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని, అధైర్య పడవద్దని జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు. మంగళవారం మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టం జరిగిన పంటల ఎన్యూమరేషన్ కార్యక్రమంను వట్టిచెరుకూరు మండలంలో సంయుక్త కలెక్టర్ రాజకుమారి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఉద్యనశాఖ డిప్యూటీ డైరక్టర్ రవీందర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు జీ లక్ష్మీ, గుంటూరు ఆర్డీవో శ్రీకర్ తో కలసి పరిశీలించారు. వట్టిచెరుకూరు మండలంలోని అనంతవరప్పాడు, లేమల్లేపాడు, కాట్రపాడులో మిర్చిపోలాలను, వట్టిచెరుకూరులో వరి పోలాలు, కారంపూడిపాడులో తడిచిన ధాన్యంను సంయుక్త కలెక్టర్ పరిశీలించి రైతులతో మాట్లాడి పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి ధైర్యం చెప్పారు. ఎన్యూమరేషన్ అధికారులు పొలాల వద్దకు వచ్చినప్పుడు రైతులు అందుబాటులో ఉండి వివరాలు తెలియజేసి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, హార్టి కల్చర్ సైంటిస్టు డా. గిరిధరరావు, డీసీఎంఎస్ మేనేజర్ హరి గోపాల్, తహశీల్దారు నాసరయ్య, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ధర్నా

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని క్రోసూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు మునుగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు మద్దిరాల గంగాధర్, అంగన్వాడీ కార్యకర్త నాయకులు కే లక్ష్మీనరసింహ సామ్రాజ్యం, జ్యోతి రాణి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పొన్నూరు: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని పొన్నూరు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటీయు ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. సిఐటీయు నాయకులు నిమ్మకూరు రమేష్, అంగన్వాడి నాయకులు పిడి విజయలక్ష్మి, సుకన్య, పద్మజ, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సమ్మెలో భాగంగా సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మానవ హారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గుజ్జర్లపూడి సుజాత, కార్యదర్శి అహల్య, సత్తెనపల్లి సెక్టార్ లీడర్ విజయ లక్ష్మి, సత్తెనపల్లి ప్రాజెక్ట్ టౌన్ లీడర్స్, అంగన్వాడి, టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

జగన్ పాలనలో కన్నీళ్లు పెడుతున్న మహిళలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రి జగన్ పాలనలో మహిళలు కన్నీళ్లు పెడ్తున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, జనసేన సమన్వయ కర్త బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు తెలిపారు. 34వ డివిజన్ ఫాతిమాపురంలో డివిజన్ అధ్యక్షులు పఠాన్ అస్మా నేతృత్వంలో "బాబు ష్యూరిటీ-భవిష్యత్తు" కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల సారధ్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని, వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యంగా పేదప్రజలను ఆర్థికంగా పైకి తెచ్చే విధంగా పనిచేస్తామన్నారు. ప్రజాసమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. పఠాన్ అస్మా, లాల్ వజీర్, చేవెళ మన్నయ్య, బాబు,రబ్బానీ, అన్వర్, చిన్నబాజీ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూ ఆధ్వర్యంలో లింగ వివక్షపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆడపిల్లల పట్ల వివక్ష చూపించకుండా మగపిల్లలతో సమానంగా చదివించాలని, వారికి కూడా సమానమైన అవకాశాలు కల్పించాలని కేఎల్ యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ హనుమంతరావు సూచించారు. మంగళవారం మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొలనుకొండ గ్రామంలో వర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో లింగ వివక్షపై జరిగిన ఇంటింటి అవగాహన కార్యక్రమంలో వలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఆడపిల్లలను చదవనిద్దాం.. బతకనిద్దాం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివించాలని, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిర్ణీత వయస్సు వచ్చేవరకు పెళ్లిళ్లు చేయరాదని, కరాటే, మార్షల్ ఆర్ట్స్ వంటి ఆత్మరక్షణ కోర్సులు నేర్పించాలని వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎండీ అబ్దుల్ బాసిత్ ప్రజలకు అవగాహన కల్పించారు. వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, వ్యవసాయ విభాగాధిపతి విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ తదితరులు సేవా కార్యక్రమంలో పాల్గొన్న వలంటీర్లను అభినందించగా పి.సురేష్, జి.చంద్రశేఖర్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

చిలకా యోహాన్‌కు కళాకారుల సంతాపం

విశాలాంధ్ర-అమరావతి: కలియుగ ఆంజనేయుడు సత్య హరిచంద్రలో నక్ష త్రకుడిగా కాల కౌసికుడు వంటి పాత్రాలలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకు లను దాదాపు 30 సంవత్సరాల పాటు రంజింప చేసిన ప్రముఖ సీనియర్ కళాకారుడు భట్లూరు గ్రామ వాస్తవ్యులు చిలక యోహాన్ ఆకస్మిక మరణం కళారంగానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యాధర్శి భైరాపట్నం రామకృష్ణ, జిల్లా నాయకులు మునగొటి శ్రీనివాసరావు అన్నారు. యోహాను ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ మృతికి సంతాపం ప్రకటించి, వారి కుటుంబ సభ్యులకు సానుభుతిని వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర-సత్తెనపల్లి: యోహాను మృతి పట్ల సత్తెనపల్లి కళాకారులు, పిన్నమనేని పాములయ్య, కమతం శ్రీనివాస్, ఘంటసాల కళానిలయం అధ్యక్షులు బి సుబ్బారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కంబాల శ్రీనివాస్, గుండవరపు అమరనాథ్, బెజగం రవి కుమార్, కల్లూరి నాగబ్రహ్మాచారి అంజలి కోటేశ్వరరావు వై ప్రసాద్, బి వి.లక్ష్మయ్య, నంబూరి ఏడుకొండలు కూచిపూడి ప్రసాద్, పి. రామ కోటయ్య, బి.సాంబిరెడ్డి, ఎం.సాంబశివరావు, జె.రత్న రాజు, పి.బాబు తదితరులు తమ సంతాపం తెలియజేశారు. యోహాన్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. వారి కుటంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు.

వినియోగదారులు మోసపోకుండా సేవలందించాలి

విశాలాంధ్ర-దుర్గి: చిన్న చిన్న దుకాణాలు, పరిశ్రమలో తూనికలు, కొలతల్లో వినియోగదారులకు ఎటు వంటి నష్టం జరగకుండా సేవలు అందించాలని డీఎల్ డీఓ గబ్రూనాయక్ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. గురజాల ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఆయన ఆధ్వర్యంలో లీగల్ మెట్రాలజీ సేవలు, విశ్వకర్మ యోజన పథకం సర్వే పై డివిజన్ స్థాయి ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి వృత్తిదారుల సర్వే చేసి సేవలందించడమే విశ్వకర్మ యోజన పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ ఫణీంద్ర కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ వెంకటేశ్వరరావు, శాఖ అధికారులు, డివిజన్ స్థాయి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కేసీపీ ఈఎస్ఐ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-మాచర్ల: కెసిపి ఇ.ఎస్.ఐ వైద్య శాల, ఇ.ఎస్.ఐ డిపార్ట్మెంట్ విజయవాడ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపును కెసిపి ప్లాంట్ సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఏటా హెల్త్ క్యాంపును నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే మంగళవారం డాక్టర్ విల్ దత్ ఆడిటోరియంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో సుమారు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి నట్టు ఆయన పేర్కొన్నారు. వైద్య శిబిరంలో జనరల్ చెకింగ్ తో పాటు, ఇసిజి, బిపి, షుగర్, బోన్స్, ఊపిరితిత్తులు, చర్మ వ్యాధులు వంటి సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు లక్ష రూపాయల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. అనంతరం వైద్య సేవలు అందించిన వైద్యులను ఆయన ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ వి జ్యోతి, బి శరత్, ఎం విష్ణువర్ధన్, సి.హెచ్ సైదా, ఆర్ ప్రవీణ్ కుమార్, ఎస్ చెన్నకేశవరావులు వైద్య సేవలు అందించగా, డిజిఎం ఈఎస్ఐ వైద్యులు కె రామకోటేశ్వర రావు, కెసిపి అధికారులు జి శ్రీనివాసరావు, ఎస్ ప్రసాద్, వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వరరావు, ఆల్ డిపార్ట్మెంట్ అధికారులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయాలి

విశాలాంధ్ర- శావ ల్యాపురం: చిన్నారు లకు వేసే వ్యాధి నిరోధక టీకాలను సక్రమంగా వేయా లని జిల్లా ఇమ్యునై జేషన్ అధికారిణి డాక్టర్ గీతాంజలి అన్నారు. మండలంలోని స్థానిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గీతాంజలి పాల్గొని వ్యాధి నిరోధక టీకాలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉన్నదని, వేసిన టీకా వివరాలు యాప్ నందు నమోదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిపిహేచ్ఎన్ఓ సురేఖ, డిసిఎం సురేస్ వైద్యాధికారి రాధాకృష్ణ, సిహెచ్ఓ వెంకటయ్య, సూపర్వైజర్ ఉమాదేవి, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో జీవితాలు అంధకారం

విశాలాంధ్ర-గుంటూరు : వైసీపీ ప్రభుత్వ అరాచక, ఆటవిక పాలన వల్ల రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కు వెళ్లిందని తెలుగుదేశం పార్టీ తూర్పు నియోజకవర్గ మైనారిటీ నాయకులు సయ్యద్ ముజీబ్ అన్నారు. మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి స్థానిక 12వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రజలకు కరపత్రాలు పంచుతూ అధికార వైసీపీ అరాచకాలను ఎండగట్టారు. దేశంలో ఎక్కడా లేనంత అవినీతి ఈ రాష్ట్రంలో ఉందని అన్నారు. విభజన వల్ల జరిగిన నష్టం కంటే జగన్ అసమర్థ పాలన వల్ల జరిగిన నష్టమే అధికంగా ఉందని అన్నారు. వీటన్నింటికి పరిష్కారం టీడీపీ అధికారంలోకి రావడమేనని చెప్పారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింట్ అయిన లింగా వెంకట్రామయ్య, S/o. పిచ్చయ్య, R/o. ముటుకూరు గ్రామం, దుర్గి(మం), పల్నాడు జిల్లా అనువారి సూచనలు మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నాక్లయింట్ ది.13-07-2023న డిటో గ్రామానికి చెందిన గోపవరపు రాజేష్, S/o. క్రిష్ణమూర్తి అను వ్యక్తి నుండి తనకు చెందిన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని రూ.19,50,000/-లకు కొనుగోలు చేసి విక్రయ ఎగ్రిమెంటు పొందియున్నారు.సదరు తేదీ నుండి ఇప్పటి వరకు సదరు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి స్వాధీన అధికారంతో అనుభవ యాజమాన్యములో కలదు. సదరు ఆస్తి కొనుగోలు అనంతరం లక్షలాది రూపాయలువెచ్చించి నాక్లయింట్ సదరు ఆస్తిని తనకు అనుకూలంగా మార్పులు చేసుకొనియుండెను. సదరు ఆస్తిని సదరు విక్రేత నాక్లయింటుపేర కేవలం రిజిస్ట్రేషన్ మాత్రమే చేయవలసియున్నది. అది తప్ప సదరు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిపై మాక్లయింట్‌నకు తప్ప మరి ఏ ఇతరులకు ఎటువంటి హక్కులు లేవు. సదరు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి సదరు విక్రేత ద్వారా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, ముటుకూరు బ్రాంచ్ నందు లోన్ నందు కలదు. సదరు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి సదరు విక్రయ ఒప్పందంలో భాగంగా సదరు బ్యాంక్‌లోన్ EMIలు మాక్లయింట్ ద్వారా గానే జమలు చేయబడుచున్నవి. సదరు లోన్ గ్యారంటర్ ద్వారా దరు విక్రేత అక్రమ లాభం ఆర్జించదలచి సదరు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేరే వ్యక్తులకు అధిక ధరలపై మళ్ళీ తప్పుడు మార్గంలో విక్రయించుటకు తప్పుడు ఆలోచనలు చేయుచున్నాడని నాక్లయింట్‌నకు తెలియ వచ్చినది. సదరు విషయంగా నాక్లయింటు సదరు విక్రేతకు మరియు బ్యాంకు వారికి లీగల్ నోటీసుకూడా పంపించియున్నారు. సదరు విషయంలో సదరు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎవరికి ఎటువంటి క్రయ విక్రయాలు చేయుఅధికారం లేదనియు, అట్లు చేసిన చెల్లనేరవనియు అట్లు జరిగిన పిమ్మట సదరు అందరూ వ్యక్తులపై సివిల్, క్రిమినల్ పరంగా చట్టపరమైన చర్యలకు మాక్లయింటు ఉపక్రమించగలరని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియపరుస్తూ హెచ్చరించడమైనది.

షెడ్యూలు: పల్నాడు డి॥, నరసరావుపేట రి.డి॥, మాచర్ల యస్.ఆర్.ఓ పరిధి దుర్గి(మం), ముటుకూరు గ్రామ పంచాయితీకి చెందిన గ్రామ కంఠం నెం.692, డోర్.నెం.4-25 మరియు 4-25/8, అసెస్మెంట్ నెం.625గల ఆర్.సి.సి. స్లాబ్ ఇంటికి హద్దులు. తూర్పు:బజారు, దక్షిణం: పిడికిటి కోటయ్య లోగిలి, పడమర: బజారు, ఉత్తరం: దొండపాటి నాగేశ్వరరావు లోగిలి. ఈ హద్దుల మధ్య చ.గ.340 ల స్థలంలో చ.అ.1500 లలో నిర్మాణం కాబడిన ఆర్.సి.సి. శ్లాబ్ ఇల్లు.

పి. చిన మస్తాన్, అడ్వకేట్
మాచర్ల. సెల్: 98660 82828

విచారణ తర్వాతే ఓట్లు తొలగింపు

విశాలాంధ్ర-పర్చూరు: విచారణ తర్వాతే ఓట్లు తొలిగింపు జరుగుతుందని జిల్లా పీడీ, నియోజకవర్గ ఎన్నికల అధికారి వెంకటనారాయణ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పార్టీలు తెలిపిన ఫిర్యాదులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే పర్చూరు నియోజకవర్గంలో ఓట్లు తొలిగింపునకు దరఖాస్తులు అందాయని, విచారణ చేపట్టి తొలిగిస్తామని తెలిపారు. వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి సమావేశంలో పాల్గొన్నారు. చట్టప్రకారం ఓట్లు తొలిగించాలని ఈఆర్ఓకు సూచిం చారు. 2014, 2019 ఎన్నికల సమయంలో అక్రమంగా చేర్చిన ఓట్లను తొలిగించాలని అధికారికి ఆమంచి ఫిర్యాదు చేశారు. సక్ర మంగా విచారణ చేసి ఓట్లు తొలిగించాలని తెలిపారు. సమావేశంలో తహశీల్దార్‌లు సంధ్యశ్రీ, బ్రహ్మయ్య, ఏఓలు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-పర్చూరు: ఉపా ధ్యాయులకు ప్రభుత్వం జీతా లు సకాలంలో చెల్లించాలని హిందీ ఉపాధ్యాయుల సం ఘం జిల్లా అధ్యక్షులు హను మంతరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేయకపోవటంతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యల వలన అనంతపురం జిల్లా ఉరవకొండ మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మల్లేష్ ఆత్మహత్య చేసుకోవటం దురదృష్టకరమని, ఉపాధ్యాయులు ఆత్మస్థైర్యం కోల్పోకోడదని తెలిపారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పర్చూరు: అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పంచాయతీరాజ్ కార్మికులు సంఘం రాష్ట్ర ప్రతినిధి కొమ్మినేని శ్రీనివాసరావు తెలిపారు. ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ అంగన్ వాడీ కార్యకర్తల జీతాలు రూ.26 వేలు ఇవ్వాలని, పదవీ విరమణ పొందిన వారికి ప్రయోజనాలు అందించాలని తెలిపారు. గ్రాడ్యూటీ పెంచాలని, సర్వీసులో ఉండి మరణిస్తే వారి కుటుంబంలోని వారికి ఉద్యోగం కల్పించాలని, అదనంగా ఉన్న యాప్స్‌ను తొలిగించాలని, కేంద్రాల అద్దెలు, టీఏ, డీఏలు పెంచాలని, సహాయకులకు పదోన్నతి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్తే దేవిడ్, బందారు చినదాసు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు ఉన్నారు.

పంట నష్ట నమోదులో అవినీతికి తావుండరాదు

విశాలాంధ్ర-కొల్లూరు: తుపానుకు నష్టపోయిన పంట నష్ట నమోదులో అవినీతికి తావుండకుండా పారదర్శకంగా చేపట్టాలని కొల్లూరు తహశీల్దార్ ఎ.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కొల్లూరు మండలపరిధిలో జరుగుతున్న పంట నష్టనమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, పంట నష్టనమోదు బృందాలు 16 ఆర్‌బీకేల పరిధిలో నష్ట నమోదు ప్రక్రియను చేపడుతున్నాయన్నారు. ప్రతి బృందంలోని సభ్యులు పంట పొలాలను క్షుణంగా పరిశీలించి పంట నమోదు ప్రక్రియను నిబద్దతతో చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర పాయకరావు పేట శాసన సభ నియోజక వర్గంలో జరుగుతున్నది. ఈ సందర్భంగా చీరాల నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎం ఎం కొండయ్య యువగళంకు హాజరై లోకేష్ తో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో మించౌంగ్ తుఫాను ప్రభావంతో వివిధ వర్గాలకు జరిగిన నష్టాన్ని, నష్ట పరిహారం కోసం ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపిన ఆందోళనలను గురించి సవివరంగా తెల్పి వినతి పత్రం సమర్పించారు. నియోజక వర్గంలో రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు.

సంక్షేమం కావాలంటే మళ్లీ జగనన్న రావాలి

విశాలాంధ్ర - చీరాల : ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం జగనన్న మరల ముఖ్య మంత్రి కావాలని వైకాపా నాయకులు అన్నారు. మండలంలోని దేవినూతల సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి, కరపత్రాలను అందించి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసాది అంకాల రెడ్డి,బందారు శివ పార్వతి,బుర్ల మురళీకృష్ణ, పృథ్వి ధనుంజయ,గవిని నారాయణ,గుంటూరు వెంకట సుబ్బారావు, పర్వతనేని శ్రీనివాసరావు,షేక్ మస్తాన్, చప్పిడి రామచంద్రరావు, వల్లు పద్మావతి, ఏసు,వాకా శివయ్య,రమేష్, బొడియ్య, వెంకటేశ్వర్లు,వేదాద్రి,శ్రీను, గవిని రాంబాబు,బుర్ల సాంబు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు,గృహసారధులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ లేకుండా పంట నష్టం నమోదు చేయాలి

విశాలాంధ్ర - వేమూరు : మిచాంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాల నమోదు కార్యక్రమాన్ని ఈ క్రాప్ తో సంబంధం లేకుండా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి డిమాండ్ చేశారు. మంగళవారం వేమూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం తూతూ మంత్రంగా చేస్తోందని, అదేవిధంగా ప్రభుత్వం కేవలం ఈ-క్రాప్ లో నమోదైన పంట పొలాలకు మాత్రమే నష్టరిహారాన్ని చెల్లిస్తాం అనడం దుర్మార్గమైన చర్య అన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఇ-క్రాప్ తో సంబంధం లేకుండా పంట నష్టరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేవరకు పోరాడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

19న వేగేశన ఫౌండేషన్ గ్రాండ్ క్రిస్మస్ వేడుక

విశాలాంధ్ర - చీరాల : ఈ నెల 19వ తేదీన వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని విలియంబూత్ కళాశాలలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు జరుగుతాయని ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. వాక్యోపదేశం చేసేందుకు అంతర్జాతీయ సువార్తికులు బిషప్ డాక్టర్ వి.రంగరాజు హాజరుకానున్నారని తెలిపారు. అదేవిధంగా క్రైస్తవ సంగీత శిఖరం జె.కె క్రిష్టపర్ తన టీంతో మైమరపించనున్నారన్నారు. సుప్రసిద్ధ సినీ గాయని ఎంఎం శ్రీలేఖ క్రైస్తవ గీతాలు ఆలపిస్తారన్నారు. క్రైస్తవ సోదరులు, విశ్వాసులు హాజరై వేడుకను జయప్రదం చేయాలని వేగేశన కోరారు.

అసెంబ్లీ సీటుపై పార్టీ శ్రేణుల్లో కలవరం..!

- మోపిదేవికి సీటు లేకపోతే పార్టీ వీడతామని హెచ్చరికలు
- తెల్ల కాగితాలపై సంతకాలు
- ఈపూరి గణేష్ ఎంపికపై అసంతృప్తి

విశాలాంధ్ర - రేపల్లె : నియోజకవర్గ వైసీపీ అసెంబ్లీ సీటు వ్యవహారం పార్టీ శ్రేణుల్లో కలవరం సృష్టిస్తుంది. అధిష్టానం టిక్కెట్టును అధికారికంగా ప్రకటించక పోవటం, డాక్టర్ ఈపూరు గణేష్ కు నియోజకవర్గ సమన్వయకర్తగా సోమమవారం రాత్రి ప్రకటించటంతో మోపిదేవి వెంకట రమణ అభిమానులు భగ్గుమన్నారు. తమ అభిమాన నేతకు పార్టీ అధిష్టానం అన్యాయం చేస్తుందని రోడ్లపై టైర్లు కాల్చి నిరసనలు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాల యంలో మంగళవారం నియోజకవర్గ వైసీపీ పాలకపక్ష నేతలు, పార్టీ శ్రేణులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ పట్టణ అధ్యక్షులు గద్దం రాధా కృష్ణ మూర్తి మాట్లాడుతూ, మోపిదేవి వెంకట రమణ ను కాదని డాక్టర్ గణేష్ కు అధిష్టానం నియోజకవర్గ సమన్వయకర్త బాధ్యతలు అప్పగించటాన్ని పార్టీ శ్రేణులుగా వ్యతిరేకిస్తు న్నట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షే మ పథకాలను ప్రజలకు అందిస్తూ అన్ని సామాజికవర్గా లలో తనదైన శైలిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన మోపిదేవికి సమన్వయకర్త భాద్యతల నుండి తప్పించటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. రాజకీయ సమీకరణల సాకుతో సామాజిక వర్గాలను దృష్టిలో పెట్టుకుని సీట్లు కేటాయిస్తే వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ మేరకు నియోజక వర్గంలోని రేపల్లె టౌన్ ,రూరల్, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాలకు చెందిన పార్టీలో వివిధ పద వుల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, మోపిదేవి అభిమానులు స్వచ్ఛందంగా పద వులకు, పార్టీకి రాజీనామా చెయ్యటానికి సిద్ధం అంటూ సంతకాలు చేశారు. వైసీపీ అధిష్టానం రేపల్లె సీటు విషయంలో సమగ్రమైన సమాచారాన్ని సేకరించి, పున పరిశీలన చేసుకుని మోపిదేవికి సీటు కేటాయించక పోతే, మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డాక్టర్ గణేష్‌కు సహకరించేది లేదని స్పష్టం చేశారు.

ఐప్యాక్ సర్వేతో వైసీపీకి భారీ మూల్యం

సర్వేలు ఎలా ఉన్నా నియోజకవర్గంలో వైసీపీకి సరైన నాయకుడు మోపిదేవి వెంకటరమణ రావు మాత్రమే అని పార్టీ శ్రేణులు స్పష్టం చేస్తున్నారు. ఐప్యాక్ సామాజిక సూత్రం నియోజకవర్గంలో ఏమాత్రం ఉపయోగపడదని రాజకీయ పరిశీలకులు గత ఎన్నికల ఫలితాలను అంచనా వేసి చెప్తున్నారు. గతంలో జరిగిన ఎన్నికల తీరును పరిశీలిస్తే నియోజకవర్గ ప్రజలు నాయకత్వానికే మద్దతు ఇచ్చారు కానీ సామాజికవర్గాలకు కాదు అనేది స్పష్టమవు తోందన్నారు. అయితే ప్రస్తుతం నియోజకవర్గ సమన్వయకర్తగా ఎంపికైన డాక్టర్ ఈపూరి గణేష్ 2009 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పటి నుండి రాజకీయాలకు దూరంగా ఉంటూ వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. ఇతనిది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం అయిన నియోజకవర్గ ప్రజలతో సత్సంబంధాలు అంతగా లేవనే చెప్పొచ్చు. తన సొంత సామాజికవర్గంలో కూడా ఆశించిన స్థాయిలో ఓట్లు సాధించటం అసాధ్యం అని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎంపీ మోపిదేవి వెంకటరమణ రావుకు, డాక్టర్ గణేష్‌కు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందనేది వాస్తం.

మోపిదేవి నాయకత్వానికే ప్రజల మద్దతు

ఎన్నికల నిర్వహణలో మోపిదేవిని మించిన నాయకుడు ఏ సామాజికవర్గంలో లేరనేది వాస్తవం. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొత్త అభ్యర్థిని పోటీలో పెడితే వైసీపీ భారీ మూల్యం చెల్లించుకో వలసి వస్తుందని రాజకీయ మేధావులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని ప్రజలు మోపిదేవి నాయకత్వానికే మద్దత్తుగా ఉన్నారనేది వాస్తవం.

14న ధర్నా జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా రైతులు, కౌలు రైతుల లక్షల ఎకరాలు నీట మునిగి కోట్లలలో నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం వైఫల్యం వల్లే నష్టం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. మంగళవారం నిజాంపట్నం మండలంలోని గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, కౌలు రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ గతంలో సీపీఐ అనేక సార్లు ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలిపిన అధికారులకు, రాజకీయ నాయకులకు చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. వారికి పార్టీ ప్రచారాలు, భూ దందాలు, అక్రమ ఇసుక రవాణా లాంటి సంపాదనలో ఉన్న శ్రద్ధ ప్రజల మీద, రైతుల మీద, కౌలు రైతులు పట్ల లేదన్నారు. సాగు భూములు పక్కన ఉన్న మురుగు కాలవలలో గుర్రపు డెక్కలతో నిండి ఉన్న వాటిని తొలగించకుండా ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేశారని దీంతో తుఫాను సమయంలో నీరు పారుదల లేక పోటు వెనక్కి వచ్చి పంట పొలాల్లో నీరు నిలబడి మునిగిపోవడం జరిగిందని అన్నారు. ఇది మానవ తప్పిదం కాదా అన్నారు. మురుగునీరు కాలవలు శుభ్రం చేయకపోవడం వల్ల రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ నష్టం రాష్ట్ర ప్రభుత్వం భరించలేని నష్టం కావున సీఎం జగన్మోహన్ రెడ్డి మోదీపై ఒత్తిడి తెచ్చి మీచౌంగ్ తుఫాన్ జాతీయ విపత్తుగా ప్రకటించేలా చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 14న అన్ని జిల్లా కలెక్టరేట్లు వద్ద రైతులు కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు ధర్నా నిర్వహించనున్నారని దానికి జిల్లా వ్యాప్తంగా అన్ని పార్టీలు ప్రజా సంఘాలు కలెక్టరేట్ల వద్ద జరుగు ధర్నాని జయప్రదం చేయాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జల్దీ భాగ్య శ్రీధర్, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

వైసీపీ విజయానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-అద్దంకి : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అద్దంకి నియో జకవర్గంలో వైసీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని అద్దంకి నియోజక వర్గానికి పార్టీ అధిష్టానం నూత నంగా నియమించిన నియోజక వర్గ వైసీపీ ఇన్‌చార్జి పాణెం హనిమిరెడ్డి సూచించారు. మంగ ళవారం గుంటూరులోని హనిమిరెడ్డి కార్యాలయంలో పట్టణ వైసీపీ నాయకులు సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం మాజీ ట్రస్టుబోర్డు చైర్మన్ కోట శ్రీనివాసకుమార్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిణామాలపై హనిమిరెడ్డి కోట శ్రీనివాసరావుతో చర్చించారు. పార్టీ అధిష్టానం తనపై పెట్టిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ఈసారి ఎట్టి పరిస్థితులలోను అద్దంకి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరవేసేందుకు పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హనిమిరెడ్డిని కలసిన వారిలో స్దానిక వైసీపీ నాయకులు జమ్మలమడక హనుమంతరావు, కుందుర్తి రాఘవరెడ్డి, జాగర్లమూడి యల్లమందరావు తదితరులు పాల్గొన్నారు.

పంటల నష్టం ఈ- క్రాప్ ద్వారా నమోదు

విశాలాంధ్ర - పర్చూరు : తుఫాను వలన నష్టపోయిన పంటల వివరాలను ఈక్రాప్ ద్వారా నమోదు చేస్తున్నామని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహనరావు తెలిపారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ రెడ్డితో కలిసి పంటలను ఏడిఏ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్చూరు, యద్దనపూడి, ఇంకొల్లు, మార్టూరు మండలాలలో వివిధ పంటలు సుమారు 69,951 ఎకరాలలో వరి, ప్రత్తి,మిరప,పొగాకు,మొక్కజొన్న,మినుము , జూట్ శనగ పంటలు దెబ్బ తిన్నాయని, వాటిని నమోదు చేస్తామని తెలిపారు. ఒక్క శనగ పంట పెరుగుదల దశలో ఉందని ఎవరైనా రైతులు శనగ పంటను తీసివేసి మరలా పంటను వేస్తే 80 శాతం సబ్సిడీ మీద శనగ విత్తనములు ఇస్తామని తెలిపారు. పంటల వారీగా నష్టపరిహారాన్ని వరికి 17,000, మొక్కజొన్న 12,500, మినుము 10,000, ప్రత్తి 17,000, పొగాకు 10,000, జూటు 8,500, జొన్న 8,500, కంది 10,000, ఇస్తారని తెలిపారు,పంట నష్ట వివరాలు ఈ నెల 18 లోపు ఇవ్వాలని ఆర్బీఐ సిబ్బందిని ఆదేశించారు.22 లోపు సోషల్ ఆడిట్ చేస్తామని, ఫైనల్ లిస్టు రైతుల జాబితాను 26న నమోదు చేస్తామని ఏడిఏ మోహనరావు తెలిపారు. వీరి వెంట వీఏ సౌమ్య, రైతులున్నారు.

ఫ్లోరోసిస్ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : విద్యార్థులు ఫ్లోరోసిస్ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు .మండలంలోని యద్దనపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3,4,5, తరగతుల విద్యార్థులకు ఆయన వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్షియం ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు పాలు, గుడ్లు, పెరుగు, రాగి జావా ఆహారంలో తీసుకోవాలని సూచించారు. ఈ వ్యాధి వల్ల దంతాలు ఎముకలు దెబ్బ తింటాయని,కీళ్లు పట్టుకుపోవడం ఎముకలు, వెన్నెముక, బిగుసుకు పోవడం జరుగుతుందన్నారు .రక్షిత మంచినీటిలో ఫ్లోరైడ్ స్థాయి 0.50 నుండి 1.50 పి పి యం మించకూడదని విటమిన్ సి, విటమిన్ డి, కాలుష్యం, కూరగాయలు, పండ్లు వంటివి ఫ్లోరోసిస్ నివారణ కు నియంత్రణ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి.శ్రీహర్ష , సహజ ఆరోగ్య అధికారి తక్కెళ్ళ శివప్రసాద్, సూపర్వైజర్ లు ఎం నాగేశ్వరరావు, రారాజు, ఏఎన్ఎంలు షేక్ షర్మిల, ఆషాలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గంలోని వేటపాలెం మండలం, చినగంజాం మండలంలలో నివసించే అర్హులైన వెనుక బడిన తరగతులకు చెందిన మహిళ లకు,ఒంటరి, వితంతు మహిళలు 25 మందికి కుట్టు పనిపై 9 రోజుల పాటు శిక్షణను అందించి చివరి రోజున ధ్రువ పత్రాలు, కుట్టు మిషన్లు,స్టి చింగ్ మెటీరియల్,పుస్తకాలు అందిస్తామని చీరాల మహిళా మండలి ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వాసవ్య మహిళామండలి, ఉషా కంపెనీ, సిడ్బిల ఆర్థిక సహకారంతో చీరాల మహిళామండలి కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం మహిళా మండలి అధ్యక్షురాలు జాగర్లమూడి లక్ష్మి పద్మావతి తదితర ప్రతినిధులు పాల్గొనే కార్యక్రమంలో మహిళలకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, ఎం.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

వేమూరు వైసీపీ సమన్వయకర్తగా అశోక్‌బాబు

విశాలాంధ్ర - వేమూరు : నియోజకవర్గానికి వైఎస్ఆర్ సీపీ కొత్త సారథిగా వరికూటి అశోక్‌బాబును పార్టీ అధిష్టానం నియమించింది. ప్రస్తుతం కొండిపి ఇన్చార్జిగా ఉన్న అశోక్ బాబు త్వరలో వేమూరు నియోజకవర్గ బాధ్యతలు చేపట్టనున్నారు. 2014లో వైసిపి ఆవిర్భావం తరువాత ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అశోక్‌బాబు కొండేపి నియోజకవర్గ బాధ్యతలు నిర్వహించారు. 2014లో జగన్మోహన్‌రెడ్డి అశోక్‌బాబు స్థానంలో జూపూడి ప్రభాకరరావుకు సీటు కేటాయించడంతో అశోక్‌బాబుకు ఆ పర్యాయం సీటు దక్కలేదు, అనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో జూపూడి టిడిపి వైపు వెళ్లడంతో సంవత్సరం కాలంలోనే మళ్లీ కొండేపి ఇంఛార్జి బాధ్యతలు తీసుకున్న అశోక్ బాబుకు 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి సీటు కేటాయించడంతో ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలయ్యారు. కొండేపి ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అశోక్‌బాబు 2024 ఎన్నికలకు వేమూరు నుండి పోటీ చేసేందుకు పార్టీ అధిష్టానం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తుంది. ఇప్పటివరకు ఇక్కడ పనిచేస్తున్న మంత్రి మెరుగ నాగార్జున సంతనూతలపాడుకు వెళ్ళగా వేమూరు నియోజకవర్గ బాధ్యతలు అశోక్ బాబుకు అప్పగించారు. ఎన్నికలు దగ్గర పడటంతో ముందు నుంచే పార్టీ ని సమన్వయం పరచేందుకు గాను పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.మంత్రి మెరుగు నాగార్జున ఇష్టపూర్తిగానే నియోజకవర్గం బదిలీ అవ్వగా పార్టీ కేడర్ కూడా సానుకూల వాతావరణంగానే నూతన ఇంఛార్జి ఆహ్వానించే అవకాశాలు ఉన్నాయి. అయితే పార్టీ నాయకుల్లో ఏర్పడిన నిర్లిప్తతను తొలగించి ఒక తాటిపై నడపాల్సిన పెను సవాలు కొత్త సారధిపై ఉంది, దానిని ఏ విధంగా సమన్వయపర్చుకుంటారో కాలమే నిర్ణయించాల్సి ఉంది.

ఓట్లు కావాలంటే ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి : అగస్టీన్

విశాలాంధ్ర - రేపల్లె : అగ్రిగోల్డ్ బాధితుల ఓట్లు కావాలంటే ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని ఆగస్టీన్ తెలిపారు. మంగళవారం రేపల్లె తాలూకా దగ్గర కె. వి. సుబ్బారావు అధ్యక్షతన అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆగస్టీన్ ప్రారంభించి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష చేపట్టామన్నారు. నేటి ముఖ్యమంత్రి నాటి ప్రతిపక్ష నాయకుడి హోదాలో 2017 మార్చిలో విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల ఆమరణ నిరహార దీక్షలను నిమ్మరసం ఇచ్చి, విరమింపచేశాడన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో 1183 కోట్లు, 6 నెలల్లో వడ్డీతో సహా అందరికీ పూర్తి న్యాయం చేస్తానని, మరణించిన బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల ఇస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు మరచి అగ్రిగోల్డ్ బాధితుల పైన చవతి తల్లి ప్రేమ చూపుతున్నారన్నారు. సిపిఐ నాయకులు నాగాంజనేయులు సంఘీభావం తెలియజేస్తూ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు సారధ్యంలో అనేక ఉద్యమాలు చేయడం వలన కొంత న్యాయం జరిగిందన్నారు. కానీ పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని చివరి బాధితునికి చివరి పైసా వచ్చేవరకు సిపిఐ అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటుందని నాగాంజనేయులు భరోసా ఇచ్చారు. సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు చివరి రూపాయితో సహా చెల్లించక చెల్లించకుంటే ఎవరైతే బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ కరిముల్లా, జిల్లా నాయకులు కెవి సుబ్బారావు, ఉమామహేశ్వరరావు, గోపాలకృష్ణ, శ్రీనివాస గుప్తా, అలివేలు మంగమ్మ, షేక్ మొహద్దీన్, పడమట వెంకటేశ్వరరావు, రమేష్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

ప్రభుత్వ వైఫల్యం వల్లే నీటిలో పంటలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రభుత్వం వైఫల్యం వల్లే తుపాను దాటికి కురిసిన వర్షాలకు పంటలు నీటిలో ఉన్నాయని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ తెలిపారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్‌కు జిల్లా వ్యాప్తంగా రైతులు, కౌలు రైతులు సాగు చేస్తున్న లక్షల ఎకరాలు నీట మునగటంతో కోట్లలలో నష్టం వాటిల్లిందన్నారు. పార్టీ ప్రచా రాలు, భూ దందాలు, అక్రమ ఇసుక రవాణా లాంటి సంపాదనలో ఉన్న శ్రద్ధ ప్రజల మీద, రైతులు మీద, కౌలు రైతులు పట్ల లేదని ఏ పార్టీకి లేదన్నారు. సాగు భూములు పక్కన ఉన్న మురుగు కాలవలలో గుర్రపు డెక్కతో నిండి ఉందని వాటిని తొలగించకుండా ఏళ్ల తరబడి నుండి నిర్లక్ష్యం చేశారని తుఫా ను సమయంలో నీరు పారుదల లేక పోటు వెనక్కి వచ్చి పంట పొలాల్లో నీరు నిలబడి పంటలు మునిగిపోవడం జరిగిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రధాని మోడీపై ఒత్తిడి తెచ్చి మిచౌంగ్ తుఫాన్ జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 14న అన్ని జిల్లా కలెక్టరేట్లు వద్ద రైతులు కౌలు రైతులు,వ్యవసాయ కార్మికులు ప్రజలు ధర్నా నిర్వహించనున్నారన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని పార్టీలు ప్రజా సంఘాలు కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సిపిఐ జిల్లా నాయకులు మామిడి బత్తుల అశోక్, పూర్ణ, ఎం.జాన్సన్ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - రేపల్లె : అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తు వుల ధరలకు అనుగు ణంగా కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎ.పి. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళ వారం స్థానిక తాలూకా కార్యలయం వద్ద కార్యకర్తలు, హెల్పర్లు నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల పరిష్కారం చేయాలని అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా మార్చి 20వ తేదీ నిర్వహించిన ఆందోళనలో ఫలితంగా శాసనమండలిలో ఐసిడిఎస్ మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్స్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జి. నాగమల్లేశ్వరమ్మ, అరుణశ్రీ, నాగలక్ష్మి, అనూష, కనకదుర్గ, సునీత, పర్వీన్, వాణి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

మరిన్నీ విజయాలు సాధించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీ లలో విజేతలను డాక్టర్ ఐ బాబురావు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు. డిసెంబర్ నెల 8 ,9, 10 తేదీలలో మార్టూరు మండలం వివేకానంద నెక్షిన్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన 42వ అండర్ 19 జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలలో 18 జిల్లాల బాల బాలికల జట్లు పాల్గొన్నాయి. బాపట్ల బాలుర జట్టు గుంటూరు జట్టు మీద విజయం సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ప్రేమ నర్సింగ్ హోమ్ నందు జరిగిన అభినందన కార్యక్రమంలో డా బాబూరావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా షూటింగ్ బాల్ అధ్యక్షుడిగా బాధ్యత తీసుకున్నప్పటి నుండి మూడో విజయం సాధించడం సంతోషకరమని, ఇలాంటి విజయాలు సాధించడానికి తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సుభాషిణి, ఆసుపత్రి సిబ్బంది, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ కార్యక్రమం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలం లోని దేవాంగపురి గ్రామ పంచాయితీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎంపీడీవో కె.నేతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంది స్తున్న వివిధ సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు తెలిపారు. ఈఓపీఆర్ అండ్ ఆర్‌డీ, పంచాయితీ సెక్రటరీ బందారు మురళీ బాపూజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత సంక్షేమ పథకాలు ప్రధాన మంత్రి ఆవాస్ యోజ న, జన్ ధన్ బ్యాంకు ఖాతాలు, పిఎం సురక్ష భీమా యోజన, పీఎం జీవన్ జ్యోతి భీమా యోజన తదితర పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో సిబ్బంది, మహిళలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కార్తీక శోభ



విశాలాంధ్ర - చీరాల రూరల్ : గత కొన్ని రోజులుగా ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్న కార్తీక మాసం భక్తుల భక్తి పారవశ్యంతో అంగ రంగ వైభవంగా ముగిసింది. శివ కేశవులకు ప్రీతికరమైన మాసంగా ప్రసిద్ధి పొందిన కార్తీక మాసం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చన లతో పూర్తి అయ్యింది. మండలం లోని దేవాంగ పురి గ్రామంలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానంలో, చీరాలలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో, పేరాల శ్రీ పునుగు రామ లింగేశ్వర స్వామి దేవస్థానంలలో అర్చకులు శివయ్యకు వివిధ ద్రవ్యాలతో అభి.షేకం నిర్వహించి ప్రత్యేకంగా లక్ష బిల్వార్చన చేశారు. అమ్మవార్లకు కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించారు. పేరాలలో ఆలయ ఈఓ జీవీఎల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూశారు.